ప్రజాశక్తి
శనివారం 17 జూన్ 2023
8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

చదువు సాగేదెలా..!

◆ తక్కువ విద్యార్థులున్న యుపి స్కూళ్లలో సబ్జెక్టు టీచర్ పోస్టుల రద్దు
◆ 52 స్కూళ్లలో 200 పోస్టులు కనుమరుగు
◆ ఎస్‌జిటిలతో విద్యాబోధన ◆ ఆందోళనలో విద్యార్థులు

సబ్జెక్టు టీచర్లు రద్దయిన సుందరయ్యపేట ప్రాథమికోన్నత పాఠశాల

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

చోడవరం మండలం అడ్డూరు ప్రాథమికోన్నత పాఠశాలలో మూడు నుంచి ఎనిమిది తరగతుల విద్యార్థులు 73 మంది ఉన్నారు. ఆ పాఠశాలలో 98 మంది కంటే విద్యార్థులు తక్కువవుండడంతో జిఒ 117 ప్రకారం చేసిన రేషనలైజేషన్‌లో భాగంగా కొద్ది రోజుల క్రితం జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో స్కూల్ అసిస్టెంట్ లెక్కలు, సోషల్, తెలుగు పండిట్ పోస్టులను ప్రభుత్వం రద్దుచేసింది.

అనకాపల్లి మండలం సుందరయ్యపేట ప్రాథమికోన్నత పాఠశాలలో 78 మంది విద్యార్థులున్నారు. ఇక్కడ కూడా స్కూల్ అసిస్టెంట్ సోషల్, లెక్కలు, ఇంగ్లీష్, తెలుగు పండింట్ పోస్టులు రద్దయ్యాయి.

ఇదే పరిస్థితి విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలోని 52 ప్రాథమికోన్నత పాఠశాలల్లో నెలకొంది. 98 మంది కంటే తక్కువ విద్యార్థులున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో దాదాపు 200కు పైగా వివిధ సబ్జెక్టులు బోధించే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు లేకుండాపోయాయి. రకరకాల పేర్లతో పేదల మిగతా 2లో..

యుపి పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లను నియమించాలి

98 మంది విద్యార్థుల కంటే తక్కువున్న ప్రాథమికోన్నత పాఠశాల (యుపి)లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను తీసేయడం సరికాదు. 98 మంది కంటే తక్కువవున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎస్‌జిటిలతో బోధించి, ఎక్కువ మంది వున్న పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లతో బోధించాలని ప్రభుత్వం నిర్ణయించడం న్యాయంకాదు. పేద విద్యార్థులు నష్టపోయే నిర్ణయాలను వెనక్కుతీసుకోవాలి. లేదంటే ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలకు తరలిపోయే ప్రమాదముంది. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లను నియమించాలి.

గొంది చినబ్బాయ్, యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి

ఎంపీ కుటుంబం కిడ్నాప్ కేసులో పురోగతి

◆ పోలీసులకు చిక్కిన మరొక నిందితుడు
◆ రూ.కోటీ 40 లక్షల నగదు స్వాధీనం

ఎంపీ ఇంట పోలీసు భద్రత

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం ఎంపీ ఎంవివి.సత్యనారాయణ కుటుంబం కిడ్నాప్ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ క్రమంలో శుక్రవారం ప్రధాన నిందితుడు హేమంత్‌కు సహకరించిన మరొక కీలక నిందితుడు గాజువాక ప్రాంతానికి చెందిన రాజేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి సహకరించిన మరొక నిందితుడు గాజువాక ప్రాంతానికి చెందిన సాయి కోసం ప్రత్యేకంగా గాలిస్తున్నట్టు అధికారులు తెలిపారు. కేవలం నగదు దోచుకునేందుకే ఈ కిడ్నాప్ పథకం రచించినట్టు వెల్లడించారు. గతంలో వీరు ముగ్గురు జైల్లో స్నేహితులయ్యారని, అక్కడే ఎంవివి.సత్యనారాయణ కుటుంబం కిడ్నాప్ పథకం రచించారని తెలిపారు. గతంలో ప్రధాన నిందితుడు హేమంత్ కుమార్ కిడ్నాప్ కేసులో జైలుకు వెళ్లగా, మిగిలిన నిందితులు సాయి, రాజేష్‌లు దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్లారని తెలియజేశారు.

నగదు స్వాధీనం

ఈ కిడ్నాప్ ఘటనలో మొత్తం కోటీ 75 లక్షలను ఎంపీ భార్య జ్యోతి, కుమారుడు శరత్, ఆడిటర్ జివిల నుంచి కిడ్నాపర్లు తీసుకోగా అందులో ప్రధాన నిందితుడు హేమంత్ కుమార్ అతని స్నేహితురాలు సుబ్బలక్ష్మికి రూ.50 లక్షలు ఇచ్చాడని, అదేవిధంగా ఈ కేసులో బెయిల్ కోసం ముందుగానే లాయర్‌కు రూ.25 లక్షలు పంపించాడని పోలీసులు కనుగొన్నారు. అనంతరం వీరిద్దరి నుంచి రూ.75 లక్షలను శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. దీంతో నిన్న హేమంత్ కుమార్ వద్ద స్వాధీనం చేసుకున్న రూ.85 లక్షలు కలుపుకుని మొత్తం కోటీ నలభై లక్షలను ఇప్పటి వరకూ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన రూ.35 లక్షలు పరారీలో ఉన్న సాయి వద్ద ఉన్నాయని, అతడు దొరికితే మిగిలిన నగదు కూడా రికవరీ అవుతుందని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా అమరావతిలో శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి నిందితులు ముగ్గురిపైనా పీడీ యాక్ట్ నమోదు చేసి త్వరితగతిన శిక్ష పడేలా చర్యలు చేపడతామని తెలిపారు.

అధిక బరువుతో ప్రయాణిస్తున్న లారీల అడ్డగింత

▶ వార్త 6లో..

ఉపాధికి నిధుల కేటాయింపు పెంచాలి

▶ వార్త 9లో..

మున్సిపల్ సమ్మెకు సిఐటియు మద్దతు

▶ వార్త 2లో..

నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు, చిన్నారులు

విద్యుత్ భారాలపై నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విపరీతంగా పెంచిన విద్యుత్ ఛార్జీలపై శుక్రవారం సాయంత్రం పూర్ణా మార్కెట్ ప్రాంతం సత్యనారాయణ థియేటర్ వెనుక గాజులవీధిలో ఐద్వా, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎం.సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు రమణమ్మ మాట్లాడుతూ ఇటీవల పెంచిన విద్యుత్ ఛార్జీలు సామాన్యులు మోయలేని భారంగా మారాయన్నారు. గతంలో రూ.300 వచ్చిన విద్యుత్ బిల్లు మిగతా 2లో..

రైలు ప్రయాణికుల పడిగాపులు

దక్షిణ మధ్య రైల్వే, ఖరగ్‌పూర్ డివిజన్లలో ఇటీవల జరిగిన రైలు ప్రమాదాల వల్ల ట్రాక్‌లు దెబ్బతినడంతో వాటికి మరమ్మతులు చేపడుతున్న క్రమంలో పలు రైళ్లు శుక్రవారమూ రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు విశాఖ రైల్వే స్టేషన్‌లో పడిగాపులు కాశారు. చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు.

(రైళ్ల రద్దు ప్రధాన వార్త మెయిన్‌లో..)

విశాఖ రైల్వే స్టేషన్‌లో నిలిచిన రైలు

మొదటి పేజీ తరువాయి..

చదువు సాగేదెలా..!

ప్రభుత్వ పాఠశాలలను బలహీనపర్చి, ప్రయివేటు విద్యను ప్రోత్సహించే ప్రక్రియను ప్రభుత్వం బలంగానే చేస్తుందనడానికి దీనినొక ఉదాహరణగా చెప్పొచ్చు. గతంలో మూడు కిలోమీటర్లలోపున్న ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం విలీనం చేసింది. ఇప్పుడు మూడు కిలోమీటర్ల పైబడివున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువ వుందని స్కూల్ అసిస్టెంట్ సబ్జెక్టు టీచర్ పోస్టులను రద్దు చేసింది. ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసినప్పుడు విద్యార్థులందరికీ సబ్జెక్టు టీచర్లు బోధన చేయాలని, అందుకనే మూడు, నాలుగు, ఐదు తరగతులను విలీనం చేస్తున్నట్లు ఆనాడు ప్రభుత్వం నమ్మబలికింది. ఇప్పుడు మూడు నుంచి ఎనిమిది తరగతులున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందని సబ్జెక్టు టీచర్ పోస్టులు రద్దుచేసి మోసగించింది. విద్యార్థుల సంఖ్య తక్కువున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎస్‌జిటిలతో బోధన సాగించనుంది. భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందని పేద విద్యార్థులంతా మళ్లీ ప్రయివేటు పాఠశాలల వైపు దారులువెతుక్కొనే అవకాశం ప్రభుత్వం కల్పిస్తోంది. అయితే ఈ విషయమై విద్యాశాఖాధికారులు మాత్రం స్పందించడంలేదు.

విద్యుత్ భారాలపై నిరసన

ఇప్పుడు రూ.700 వచ్చిందన్నారు. ఇప్పటికే తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు పనుల్లోకి వెళ్లలేకపోతున్నారని, దానికి తోడు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, పిల్లలను స్కూలుకు పంపించే సమయంలో ఫీజులకు, పుస్తకాలకు అధికంగా డబ్బులు ఖర్చు పెడుతున్నారని.. ఈ పరిస్థితులలో విద్యుత్ ఛార్జీలు పెరగడం గోరుచుట్టుపై రోకలి పోటు పడిన విధంగా ఉందని వాపోయారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కెవిపి.చంద్రమౌళి, బి.లక్ష్మి, కార్మిక నాయకులు అప్పారావు, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సభ్యులు రూన్సీ కుమారి, కనకమహాలక్ష్మి, జయశ్రీ పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ విశాఖ జిల్లా నాయకులు

ఉపాధ్యాయులకు న్యాయం చేయండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఉపాధ్యాయుల బదిలీల్లో విశాఖ జిల్లాలో జిఒ నెంబరు 117 కారణంగా వేలాది పోస్టులు రద్దయిన ఫలితంగా టీచర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని యుటిఎఫ్ విశాఖ జిల్లా నాయకులు అన్నారు. తప్పనిసరి బదిలీల్లో 400 మంది ఉపాధ్యాయులు ఏజెన్సీ ప్రాంతానికి బదిలీకాగా అందులో 200 మంది మహిళా ఉపాధ్యాయులు, 50 సంవత్సరాలు పైబడిన వారే ఉన్నారన్నారు. వికలాంగులు, గర్భిణులు కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మహిళా ఉపాధ్యాయులు వర్షరైనా మైదాన ప్రాంతంలో పోస్టులు ఏర్పాటు చేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యలపై వినతి

ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్‌కు, ఆర్‌జెడికి నేతలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్, గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్.నాగమణి, జిల్లా సహాధ్యక్షురాలు రొంగలి ఉమాదేవి, జిల్లా కోశాధికారి ఎస్.రాంబాబు, కార్యదర్శి చుక్క సత్యం, రాష్ట్ర కౌన్సిలర్ వంగా రామలక్ష్మి, ఉపాధ్యాయులు రోజా, సిహెచ్.రాణి కుమారి పాల్గొన్నారు.

ఆగస్టు 6న ఆర్య వైశ్య వధూవరుల పరిచయ వేదిక

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆర్య వైశ్య వధూవరుల పరిచయ మహా వేదిక కార్యక్రమాన్ని ఆగస్టు 6న విశాఖ నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్లూరి నూకరాజు, పూసర్ల సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. సామాజిక సేవలో భాగంగా ఏ విధమైన లాభాపేక్ష లేకుండా నగరంలోని ఆర్య వైశ్యులు అందించిన విరాళాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విశాఖపట్నంతో పాటు విజయనగరం, శ్రీకాకుళం, ఉభయగోదావరి జిల్లాలతో పాటు, విదేశాలలో ఉంటున్న ఆర్యవైశ్యులు కూడా తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునేందుకు ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. సమావేశంలో కోశాధికారి గ్రంధి దుర్గాప్రసాద్, గ్రంధి రామకృష్ణారావు, వెంకటేష్, శ్రీనివాస్, దుర్గా సోమేశ్వరరావు పాల్గొన్నారు.

మున్సిపల్ సమ్మెకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జివిఎంసిలో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజినీరింగ్, క్లాప్ డ్రైవర్స్, యుజిడి, వెటర్నరీ, వాటర్ సప్లయ్, పార్కులు తదితర కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ కార్మికులు ఈ నెల 19 నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మెకు సిఐటియు విశాఖ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందన్నారు. సుదీర్ఘకాలం మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసి చనిపోయిన, 60 ఏళ్లు పైబడిన, లాంగ్ ఆప్సెంట్, సిక్ అయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగాలు ఇవ్వాలని అడుగుతున్నా జివిఎంసి అధికారులు అలా చేయకుండా నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయడం సరికాదన్నారు. 482 పోస్టులను వారసులకు ఇచ్చిన తరువాత మిగిలిన పోస్టులను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలన్నారు. అలాగే క్లాప్ డ్రైవర్లకు జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం నెలకు రూ.18,500 జీతం చెల్లించాలని, గత సమ్మె సందర్భంగా అంగీకరించిన మినిట్స్‌ను అమలు చేయాలని కోరారు.

సమ్మె వల్ల ప్రజలకు అసౌకర్యం కలిగితే దాని పూర్తి బాధ్యత జివిఎంసి, రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. సమస్యలను పరిష్కరించకుండా నిర్బంధం ద్వారా సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నం చూస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు.

23 నుంచి పటిష్టంగా 'జగనన్న సురక్ష'

మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేసేందుకు సరికొత్తగా 'జగనన్న సురక్ష'కు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. శుక్రవారం సాయంత్రం మండల తహశీల్దార్లు, ఎంపిడిఒలు, జోనల్ కమిషనర్లతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంపై ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించడం, అర్హులైవరూ మిగిలిపోకుండా పథకాలను అందించడమే లక్ష్యంగా ఈ నెల 23 నుంచి జులై 23 వరకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం తొలిదశలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న సురక్ష గురించి వివరించాలన్నారు. మండల స్థాయిలో ఎంపిడిఒ, తహశీల్దార్ ఒక బృందంగా ఏర్పడి గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లాలన్నారు.

అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్లు ఒక బృందంగా ఏర్పడి వార్డుల్లో పర్యటించాలని, బృందం సందర్శించే గ్రామాన్ని ముందుగానే గ్రామస్తులకు తెలిపి సిద్ధంగా ఉంచాలని అన్నారు. ప్రతి ఇంటినీ సందర్శించి ఆ ఇంటికి సంబంధించి జనన, మరణ, కుల, వివాహ ధ్రువపత్రాలు నుంచి ప్రభుత్వ పథకాలను పొందడం దాకా ఏమైనా సమస్యలున్నాయా ? అని నిశితంగా పరిశీలించి ఆ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. నిర్దేశిత తేదీల్లో మండల స్థాయి అధికారులు ఆయా గ్రామాల్లో సచివాలయాలను సందర్శించి అర్హులుగా గుర్తించిన వారిని సచివాలయాల వద్దకు ఆహ్వానించి వారికి అవసరమైన సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లను అదే రోజు అందజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, డిఆర్ఒ శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఒలు భాస్కరరావు, హుస్సేన్ సాహెబ్, డిఎల్‌డిఒ పూర్ణిమా దేవి, జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకుంటున్న ప్రసన్న కుమార్

ప్రసన్న కుమార్‌కు ఎయు డాక్టరేట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం బోటనీ విభాగపు పరిశోధక విద్యార్థి మల్లారపు విజయ వెంకట ప్రసన్న కుమార్‌కు వర్సిటీ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఎయు విసి ఆచార్య పివిజిడి.ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రసన్న కుమార్ ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. డిపార్టుమెంట్ ఆఫ్ బోటనీ ప్రొఫెసర్ ఆచార్య బి.సుజాత పర్యవేక్షణలో ఆయన పరిశోధనలు సాగాయి. 'ఎఫెక్ట్ ఆఫ్ కాడ్మియమ్ (సిడీ) ఆన్ కజానస్ కజాన్ (ఎల్) సోర్మమ్ బై కోలార్ (ఎల్) (సీ3 అండ్ సీ4) ఇన్ అండ్ ఎ రౌండ్ ది అగ్రికల్చరల్ ఫీల్డ్స్ ఆఫ్ విశాఖపట్టణం అండ్ ఇట్స్ కంపరేటివ్ రెస్పాన్స్ ఇన్ ఫిజియోలాజికల్ బయోటెమికల్ అల్ట్రా స్ట్రక్చరల్ అండ్ మాలిక్యులర్ స్టడీస్' అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను ప్రసన్న కుమార్ ఈ డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఆయన్ని పలువురు అభినందించారు. మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : భారతదేశం ప్రపంచంలోనే ఐదో ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని బిజెపి నేత, మాజీ ఎంపి జి.వివేక్ వెంకటస్వామి అన్నారు శుక్రవారం సాయంత్రం బిజెపి జిల్లా కార్యాలయంలో పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

వారాహితో వైసిపి నేతల్లో వణుకు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పవన్ కల్యాణ్ వారాహితో వైసిపి నేతలు వణుకుతున్నారని జనసేన దక్షిణ నియోజకవర్గం నాయకులు పి.శివప్రసాద రెడ్డి అన్నారు. వైసిపి నేత పేర్ని నాని పవన్ కల్యాణ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కల్యాణ్ వారాహి రోడ్డుపైకి వస్తుంటే వైసిపి నాయకుల లో భయం మొదలైందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చీకటి రమేష్, అమలపు దుర్గ, రూప, శ్రవణ్, ఆంథోనీ శేఖర్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన 1వ అదనపు జిల్లా జడ్జి మరియు మోటారు వాహన ప్రమాద పరిహారం ట్రిబ్యునల్, విజయనగరం

MOP 738/2021

Between:
ద్విబాష్యం దీపిక ......పిటిషనరు
And:
లండా సూర్యారావు మరియు ఇతరులు ..రెస్పాండెంట్లు
To
రెస్పాండెంట్ నెంబరు : 2
M. కిరణ్ కుమారు, తండ్రి కేశవులు నాయుడు, హిందూ, AP 02 TB 8830 లారీ యాజమాని, డోరు నెంబరు 65-6-407/8B ములగాడ హౌసింగ్ కాలనీ, గాజువాక, విశాఖపట్నం.

యిందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై కేసులో 2వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం తేది 21-7-2023న వాయిదా వేసి యున్నారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పై తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారాగాని హాజరై మీ వాదన చేసుకొనవలెను. లేనిచో పై కేసులో మీ వాదన లేదని భావించి మిమ్ములను Ex Party తీర్మానించెదరు.

కొనస సింహాచలం
అడ్వకేట్,
విజయనగరం
సెల్ : 9490107072

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.P. 17/2023

Between:
Patnala Bangaru Raju,
S/o. Apparao,
R/o. 4-53, Boravanipalem,
Kotha Paradesipalem,
Visakhapatnam-531163
...Petitioner
And:
Ramakrishna Reddy
and 12 others ...Respondents

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioner filed the above I.P.No.17/2023 on the file of the Hon'ble Court of the II Addl. Senior Civil Judge, Visakhapatnam to declare him as an insolvent and the matter stands posted to **05-07-2023** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **05-07-2023** either in person or through an advocate at **10.30 A.M.**

(By Order of the Hon'ble Court)
K. ASHOK KUMAR,
Advocate
Visakhapatnam- 530016.
Mobile: 9246645923.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.99/2022

Between:
State Bank of India, SME Centre,
Collectorate Compound, Maharanipeta, Visakhapatnam, Rep. by its Manager
...Plaintiff
And:
M/s. Lakshmi Narasimha Traders,
Rep. by its Prop:
Sri Chiranjeevi Sakhileti & Another
...Defendants

SUMMONS

To,
D-1: M/s. Lakshmi Narasimha Traders, Rep. by its Prop: Sri Chiranjeevi Sakhileti, D.No.2-165, Gosala Road, Behind Pydimamba Temple, Vepagunta, Visakhapatnam-530047.
D-2: Sri Chiranjeevi Sakhileti, Proprietor of M/s. Lakshmi Narasimha Traders, Flat No.101, Subhash Tanvi Apartments, Gayatri Nagar, Visakhapatnam-530028.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **24-07-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **24-07-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI,
Advocate
Visakhapatnam. **Cell: 7396518669.**

ల్యాండ్ పూలింగ్ జిఓను రద్దుచేయాలి

రీ సర్వే డీటీకి సిపిఎం వినతి

డీటీకి వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలంలో ల్యాండ్ పూలింగ్ జిఒ 72ను రద్దుచేయాలని, పేదల భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని కోరుతూ ఆనందపురం మండలం రీ సర్వే డీటీకి సిపిఎం నాయకులు వినతిపత్రం అందించారు. ఆనందపురం మండలం ముకుందపురంలో 72 ఎకరాలు, శొంఠ్యాంలో 239 ఎకరాలు, కుసులవాడలో 66.64 ఎకరాలు, బాకూరుపాలెంలో 20.65 ఎకరాలు, జగన్నాధపురంలో మూడు ఎకరాలు మొత్తంగా సుమారు 400 ఎకరాల భూమిని జిఓ 72 ద్వారా ల్యాండ్ పూలింగ్ పేరుతో ప్రభుత్వం పేదల భూములను గుంజుకొని అధికార పార్టీ నాయకుల బినామీలకు కట్టబెట్టాలనుకోవడం అన్యాయం అని సిపిఎం జోనల్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి వివరించారు. ఈ చర్యలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని పేర్కొన్నారు. ఎక్కడైనా పేదలు సాగుచేస్తున్న భూములకు రికార్డులలో సాగు హక్కు లిఖించి రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, పేదలు, దళితులు చట్ట ప్రకారం ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూములను సాగు చేసుకుని జీవనం సాగించే హక్కు ఉందని తెలిపారు. సాగులో ఉన్న రైతులను వెల్లగొట్టి, వ్యవసాయానికి దూరం చేయడం నేటి పాలకుల తీరు ఉందని విమర్శించారు. దళితులు ఆ భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారని, వారికి ఆ భూమి తప్ప వేరే జీవనాధారం లేదని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన జిఓ 72ను తక్షణం రద్దు చేయాలని, ఆనందపురం మండలంలో పై గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్‌ను శాశ్వతంగా నిలుపుదల చేయాలని డిమాండ్‌చేశారు. సాగు చేస్తున్న రైతుల పేర్లను రికార్డులలో ఎక్కించి హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే పేద రైతులను ఏకం చేసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వినతి ఇచ్చిన వారిలో పార్టీ జోన్ కమిటీ సభ్యులు కె.నాగరాణి, రవ్వ నర్సింగరావు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -గాజువాక : పెదగంట్యాడ అరుణ థియేటర్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. రోడ్డు మీద పడిఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని న్యూ పోర్ట్ పోలీసులు కెజిహెచ్ మార్చురీకి తరలించారు. ఆయన జేబులో రూ.150 తప్ప ఎలాంటి ఆధారాలు లేవని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తడి -పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి- మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి వాంబే కాలనీలో తడి- పొడి చెత్తపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని జివిఎంసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తడి-పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగం నిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, పోతిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఆంగ్ల ఉపాధ్యాయులకు పని భారం తగ్గించాలి'

ప్రజాశక్తి-భీమునిపట్నం : ఆంగ్ల ఉపాధ్యాయులకు పని భారం తగ్గించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రాజేంద్రప్రసాద్‌వర్మ, ఆదియ్య శుక్ర వారం ఒక ప్రకటనలో కోరారు. ఎపి విద్యా శిక్షణ పరిశోధన మండలి సంచాలకులు జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఆంగ్ల ఉపాధ్యాయుల పని భారం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అకడమిక్ క్యాలెండర్ పూర్తిగా అశాస్త్రీయంతో కూడి ఉందని తెలిపారు. ఇలా పని భారం మోపి, ఫలితాలు రావట్లేదని ఉపాధ్యాయులపై నెపం నెట్టె విధానం సరైంది కాదని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని పున్నపరిశీలించాలని కోరారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నను శుక్రవారం ఢిల్లీ హైకోర్టు జడ్జి వితప్తగంజ్, గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో వారిని ఆలయ ఎఇఒ నరసింహారాజు, ఆలయ పర్యవేక్షకులు పాలూరి నర్సింగరావు సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

'అవంతి'లో ఎంసిఎ కోర్సు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ఎంసిఎ కోర్సు ప్రారంభించనున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం సంపాదించాలనే ఆసక్తి గల అభ్యర్థులకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. ఎంసిఎ కోర్సులో ప్రవేశం పొందాలంటే ప్రవేశ పరీక్ష లేదా ఎపి ఐసెట్‌లో అర్హత సాధించి ఉండాలని సూచించారు. కళాశాల ఎంపిక చేసుకునే ముందు ప్లేస్‌మెంట్స్‌ను చూసుకోవాలని కోరారు. తమ కళాశాల నుంచి ఇంజనీరింగ్ విభాగంలో సుమారు 65 ప్రాంగణ ఎంపికలు నిర్వహించగా 413 మంది ఎంపికయ్యారని తెలిపారు.

విద్యుత్తు వాహనాలలో సాఫ్ట్‌వేర్‌పై గీతం వర్క్‌షాప్

ప్రజాశక్తి-మధురవాడ : విద్యుత్తు వాహనాలలో అన్సిస్ సాఫ్ట్‌వేర్ ఉపయోగం, ఎలక్ట్రికల్ మెషిన్ మోడలింగ్‌పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యాన శుక్రవారం ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సిహెచ్.విజయశేఖర్ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచంలో విద్యుత్తు వాహనాల వినియోగం క్రమేపి పెరుగుతోందన్నారు. వివిధ విభాగాల మధ్య ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాలను కలిసి పరిశోధనలు జరపడం విద్యుత్తు వాహన రంగంలో నూతన ఆవిష్కరణలకు దారితీస్తుందన్నారు. ఈఈసిఈ విభాగం అధిపతి ప్రొఫెసర్ జెబి.సెవెస్టలైన్ తమ విభాగంలో జరుగుతున్న పరిశోధన ప్రాజెక్టులను వివరించారు. అన్సిస్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ ఇంజినీర్ అజయ్‌శేఖర్‌రెడ్డి రిసోర్సు పర్సన్‌గా వ్యవహరించారు. వర్క్‌షాప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.శ్రీచందన్, కె.మనోహర్, జి.ప్రసాద్‌లతో పాటు కార్యక్రమంలో వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి-పద్మనాభం : గాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ట్రస్టు వ్యవస్థాపకులు రూపాకుల రవికుమార్ జన్మదినం సందర్భంగా 30 మంది వికలాంగులకు కృత్రిమ ఉపకరణాలను అందించారు. రవికుమార్ సమకూర్చిన ఈ ఉపకరణాలను మండలంలోని పాండ్రంగి పంచాయతీ పరిధి బర్లపేటలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వయోవృద్ధుల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ జె.మాధవి పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంలోని శ్రీసాయిదత్త ఆశ్రమ పీఠాధిపతి సాయి, మాజీ ఎంపిపి డి.గోపీబాబు పాల్గొన్నారు.

నేడు టిడిపి సమావేశం

ప్రజాశక్తి -భీమునిపట్నం : టిడిపి మండల సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు డిఎవిఎన్ రాజు శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి సకాలంలో హాజరు కావాలని కార్యకర్తలను కోరారు.

నేడు గ్రామ సభలు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని ఆరు గ్రామాల్లో శనివారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు పద్మనాభం తహశీల్దార్ టి.శ్రీవల్లి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ గ్రామ సభల అనంతరం ఆయా గ్రామాల్లో రైతుల భూములను రీసర్వే చేసి గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మద్ది, బిహెచ్.పురం, గంధవరం, కొవ్వాడ తదితర గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సర్వే పూర్తిచేసిన చిన్నాపురం, గుడ్డివలస అగ్రహారంలో రేపటి నుంచి గ్రామ సచివాలయాల్లో భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు

చేనేత కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి -తగరపువలస : చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు గిడుతూరి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చేనేత వస్త్రాలకు గిట్టు బాటు ధర కల్పించాలని, జగనన్న నేతన్న నేస్తం అందరికీ వర్తించేలా నిబంధనలు సడలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చేనేత రంగాన్ని అన్ని విధాలా ప్రోత్సహించాలని, 50 ఏళ్ళు నిండిన చేనేత కార్మికులకు పింఛను మంజూరు చేయాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్ మంగమ్మ

ప్రజాశక్తి -పిఎం.పాలెం : జివిఎంసి 7వ వార్డు పరిధి చంద్రంపాలెం, పాత పిఎం.పాలెం, కళానగర్ కాలనీల్లో రోడ్లు, సీసీ డ్రైయిన్ల అభివృద్ధి, వాంబే కాలనీ, దుర్గానగర్ కాలనీలో పార్కుల అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, 7వ వార్డు టిడిపి కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ శంకుస్థాపన చేశారు. ఏడవ వార్డు పరిధి పిలకవానిపాలెం సమీపంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రూ.78 లక్షలతో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. విశాఖను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉన్నారన్నారు. అనంతరం బక్కన్నపాలెం ప్రాంతానికి చెందిన వికలాంగురాలు కె.కుమారికి ద్విచక్ర వాహనాన్ని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అందించారు.

అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక ప్రజలు సమస్యలను, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, వర్క్స్ ఎఇ వెంకటరావు, నీటి సరఫరా విభాగం ఎఇ శ్రీహరి, 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాస్, 7వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు పిళ్లా వెంకటరావు, వంకాయల మారుతీప్రసాద్, కృష్ణమూర్తిపాత్రుడు, పిళ్లా సూరిబాబు, యువ నాయకుడు జగుపిళ్ల నరేష్, మెజ్జాడ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'గీతం'ను సందర్శించిన నార్త్ ఈస్టర్న్ వర్సిటీ బృందం

చర్చలు జరుపుతున్న గీతం, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ బృందం సభ్యులు

ప్రజాశక్తి-మధురవాడ : అమెరికాలోని బోస్టన్‌లో గల నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో సంయుక్త అధ్యయనాలు జరపడానికి, బోధన, పరిశోధనలలో పరస్పర సహకారానికి ఆసక్తిని కనబరిచింది. ఈ మేరకు శుక్రవారం గీతం యూనివర్సిటీని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ బృందం సందర్శించింది. ఈ బృందంతో గీతం అకడమిక్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సిహెచ్ విజయశేఖర్, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధిపతి కమాండర్ గురుమూర్తి గంగాధరన్, డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ బి.రవికాంత్ సమావేశం అయ్యారు.

నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ కె.సాగర్ మాట్లాడుతూ, తమ విశ్వవిద్యాలయంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ సీనియర్ డైరక్టర్ మరియమ్మ థామస్ మాట్లాడుతూ, పెద్ద సంఖ్యలో గీతం విద్యార్థులు బోస్టన్‌లోని తమ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు పొంది బోధన, పరిశోధనలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం గీతంతో సంయుక్త ఒప్పందాలు కుదుర్చుకునేందుకు దారితీసిందన్నారు. రెండు విశ్వవిద్యాలయాల మధ్య రానున్న రోజులలో బలమైన అకడమిక్ సంబంధాలు నెలకొనగలవన్న ఆశా భావం వ్యక్తం చేశారు.

గీతం అకడమిక్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ మాట్లాడుతూ, ప్రపంచంలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలు, కార్పోరేట్ సంస్థలతో భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ విషయ పరిజ్ఞానం అందించాలన్నది తమ లక్ష్యం అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో భారత ప్రభుత్వ నూతన విద్యా విధానానికి అనుగుణంగా ఉన్నత విద్యను గీతం ద్వారా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధిపతులు, సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

వైద్య శాఖలో బదిలీలు

ప్రజాశక్తి-సీతమ్మధార : వైద్య ఆరోగ్య శాఖ జోన్ -1 కార్యాలయ పరిధిలోని ఉద్యోగులకు బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. విశాఖపట్నంలోని రీజనల్ ట్రైనింగ్ సెంటర్ (మహిళలు)లో ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ చేపట్టారు. గ్రేడ్-2 ఫార్మాసిస్టులు 12 మంది, ఆఫీస్ సూపరింటెండెంట్లు ఐదుగురు, స్టాఫ్ నర్సులు 84 మంది కౌన్సెలింగ్‌కు హాజరయ్యారని డిడి శ్రీనివాస్ తెలిపారు. రీజనల్ డైరెక్టర్ ఎన్.ఉమాసుందరి, సూపరింటెండెంట్లు నిర్మలకుమారి, రామ్మోహన్ పర్యవేక్షణలో బదిలీల కౌన్సెలింగ్ చేపట్టినట్లు శ్రీనివాస్ చెప్పారు.

నీట్ ఫలితాల్లో 'ఆకాష్ బైజూస్'కు ర్యాంకులు

ప్రజాశక్తి-సీతమ్మధార : నీట్ ఫలితాల్లో వైజాగ్‌కు చెందిన ఆకాష్ బైజూస్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని సంస్థ సిఇఒ అభిషేక్ మహేశ్వరి తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను సంస్థ కార్యాలయంలో శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా అభిషేక్ మహేశ్వరి మాట్లాడుతూ, తమ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించి సంస్థకు గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు. పెనుమర్తి సంతోష్ జీవన్‌కుమార్ 695 మార్కులు, శృతి ప్రజ్ఞ (680), వెంకట రమ్య ఉడుముడి (660), లక్ష్మీసాయి శరణ్య కలగర్ల (659), రమ్య (659), సాకేత్ వర్మ (650), నాన్సీ సంజన (645), తయ్యబా హుస్సేన్ (645) మార్కులు సాధించారని తెలిపారు.

మారిన డిగ్రీ విద్యా విధానంపై

19న ఉచిత అవగాహన

ప్రజాశక్తి-పెందుర్తి : డిగ్రీ విద్యా విధానంలో వచ్చిన మార్పుల గురించి ఈ నెల 19నఉదయం 10 గంటలకి ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో సింగిల్ మేజర్, మైనర్ సబ్జెక్టుల ఎంపికపై అవగాహన కల్పించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఐ ఫ్లోరా తెలిపారు. ఇంటర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీ గురించి తెలుసుకోవాలని సూచించారు. సింగిల్ మేజర్, మైనర్ సబ్జెక్టుల ఎంపిక, స్కిల్ డెవలప్‌మెంట్, స్కిల్ ఎన్‌హేన్స్‌మెంట్ ఎన్విరాన్మెంట్, మల్టీ డిసిప్లినరీ, ఆడిట్ కోర్సుల ఆన్‌లైన్, ఆఫ్ లైన్ తరగతుల గురించి వివరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుకు ఏ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదివిన విద్యార్థులైనా, వారి తల్లిదండ్రులైనా హాజరు కావచ్చని తెలిపారు.

పోస్టర్, ట్రోఫీని ఆవిష్కరిస్తున్న కె.నరసింగరావు

జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల ట్రోఫీ ఆవిష్కరణ

ప్రజాశక్తి -గాజువాక : పెదగంట్యాడ శివాలయం ఆవరణలో జులై 31న నిర్వహించే జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల ట్రోఫీని సాహితీ కంప్యూటర్స్ అధినేత కరణంరెడ్డి నరసింగరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ, జిల్లాలో గల వంద జిమ్‌లు, క్లబ్‌ల నుంచి 600 మంది బాడీ బిల్డర్లు పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.20 వేలు, మెడల్, సర్టిఫికెట్, రెండో బహుమతిగా రూ.10 వేలు, మూడో బహుమతిగా రూ.5 వేలు అందజేయనున్నట్లు చెప్పారు. బాడీబిల్డర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిమ్ కోచ్ ప్రసాద్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రాజు, వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌లో బొప్పాయి మొక్కల నాటివేత

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ ప్రాంతాలలో 4 ఎకరాల స్థలంలో ఉన్న పండ్ల చెట్ల అంతర స్థలంలో అగ్రో ఫారెస్ట్రీ డిపార్ట్‌మెంట్ ద్వారా 2వ దశలో 1500 బొప్పాయి మొక్కలను శుక్రవారం నాటారు. ఇప్పటిదాకా బొప్పాయి ప్లాంటేషన్ డ్రైవ్‌లో అగ్రో ఫారెస్ట్రీ డిపార్ట్‌మెంట్ ద్వారా 2500 బొప్పాయి మొక్కలు నాటడం పూర్తి చేశారు. జిఎం వై.చంద్రశేఖర్ ఆధ్వర్యాన అగ్రో-ఫారెస్ట్రీ విభాగానికి చెందిన సీనియర్ అధికారులు, కార్మికులు బొప్పాయి మొక్కలు నాటారు. ఈ ప్రత్యేక థాయ్ రకం బొప్పాయి 4-5 నెలల కాలంలోనే కాస్తాయని చంద్రశేఖర్ తెలిపారు.

బీసీల భరోసా బాట

ప్రజాశక్తి-ఉక్కునగరం : జివిఎంసి 87వ వార్డు పరిధి వడ్లపూడి సగర కాలనీలో బీసీల భరోసా బాట కార్యక్రమం నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం, టిడిపి బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, శ్రీనివాసరావు, విశాఖ అర్బన్ అధ్యక్షులు విజయ్‌కుమార్, 86 వార్డు ఇన్‌ఛార్జి నల్లూరి సూర్యనారాయణ, వి.శ్రీనివాస్, 87వ వార్డు నాయకులు రాజన్‌రాజు, రమణమూర్తి, అప్పలనాయుడు, రుక్మిణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నివాస ప్రాంతాల్లో విచ్చలవిడిగా పార్కింగ్

నిబంధనలకు విరుద్ధంగా నిలుపుదల

ఎక్కడ చూసినా ఫార్మా, ఇంజినీరింగ్ కళాశాలల బస్సులే...

ప్రజాశక్తి- గాజువాక : గాజువాక జోన్ పరిధిలో ఫార్మాసిటీకి చెందిన బస్సులు నిబంధనలకు విరుద్ధంగా నివాస ప్రాంతాల్లో నిలుపుదల చేస్తున్నారు. దీంతో స్థానిక ప్రజలు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ బస్సులు అతివేగంగా నడపటం వల్ల ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. ఫార్మాసిటీకి సంబంధించిన 200 బస్సులు పరవాడ, గాజువాక మధ్య తిరుగుతున్నాయి. ఈ బస్సుల్లో రాత్రి సమయంలో గాజువాక జోన్ పరిధిలో 50 బస్సుల వరకు నిలుపుదల చేస్తున్నారు. గాజువాక ఆటోనగర్‌లో పార్కింగ్ యార్డు ఉన్నప్పటికీ అక్కడ నిలుపుదలచేయడంలేదు. డబ్బులు చెల్లించాలని చెప్పి, కుంచమాంబ కాలనీ రోడ్డు, గాజువాక సమైఖ్య అపార్ట్‌మెంట్ రోడ్డు, వంద అడుగుల రోడ్డు, వంటిల్లు జంక్షన్ నుంచి ఉడా కాలనీకి వెళ్లే జంక్షన్

సమైఖ్య అపార్ట్‌మెంట్ రోడ్డులో నిలిపి ఉన్న ఇంజినీరింగ్ కళాశాల బస్సు

వరకు దారి పొడుగునా బస్సులను నిలుపుదల చేస్తున్నారు. ఉన్న 20 అడుగుల రోడ్డులో సగం అడుగుల మేర ఈ బస్సులు ఆక్రమించేయడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. రాత్రి బస్సు నిలుపుదల చేసిన డ్రైవర్ అందుబాటులో ఉండటంలేదు. ఏదైనా భారీ వాహనం వస్తే రోడ్డుపై ఇరుక్కుపోయి వెళ్లలేక ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయి. వీటిని నియంత్రించాల్సిన ట్రాఫిక్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఆయా బస్సు యాజమాన్యాలు మరింత మితిమీరి ప్రవర్తిస్తున్నారు.

ఇంజినీరింగ్ కళాశాలల బస్సులదీ అదే తీరు...

ఫార్మా కంపెనీల బస్సులకు తోడు ఇంజినీరింగ్ కళాశాలల బస్సులు కూడా గాజువాకలోని అన్ని నివాస ప్రాంతాల్లో ఎక్కడికక్కడ నిలుపుదలచేస్తున్నారు. వెల్ఫేర్ గ్రూపు, రఘు ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన బస్సులను విచ్చలవిడిగా నిలిపేస్తున్నారు. ఇంజినీరింగ్ కళాశాలల బస్సులు, ఫార్మా కంపెనీల బస్సులు కలిసి ఒకే సారి రోడ్డు మీదకు రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పర్మిషన్ లేని రూట్‌లో ప్రయాణం

ఫార్మా కంపెనీల బస్సులన్నింటికీ గాజువాక జాతీయ రహదారి నుంచే నడవాలని రూట్ పర్మిషన్ ఉంది. కానీ

వంద అడుగుల రోడ్డులో నిలిపి ఉన్న ఫార్మా బస్సు

ఈ బస్సులు కణితి రోడ్డు, గాజువాక పోలీస్ స్టేషన్ మీదుగా ప్రయాణిస్తున్నాయి. దీంతో ఉదయం, సాయంత్రం సమయాల్లో విపరీతమైన రద్దీ ఏర్పడుతుంది. పొడవైన బస్సులు కావడం, స్కూల్ పిల్లలు పాఠశాలలకు బయలుదేరే సమయంలో ఈ బస్సులు రావడంతో స్థానికులకు నిత్యం అగ్నిపరీక్షగా ఉంది. దీనిపై గాజువాక ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రెడ్డిని వివరణ కోరగా దీనిపై దర్యాప్తు చేస్తామని, ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పార్కు ప్రారంభం

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 95వ వార్డు పరిధి ఎన్ఎడి లే-అవుట్, ఎల్ఎన్.నగర్‌లో రూ.82.20 లక్షలతో నిర్మించిన పార్కును మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ హరివెంకటకుమారి మాట్లాడుతూ, జివిఎంసి పరిధిలోని 98 వార్డులు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సలహాలు, సూచనల మేరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే అదీప్‌రాజు మాట్లాడుతూ, విలీన గ్రామాల అభివృద్ధికి మేయర్ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, జోన్ -8 కమిషనర్ ఎమ్ఎమ్ నాయుడు, హార్టీకల్చర్ డిప్యూటీ డైరెక్టర్ ఎమ్.దామోదర్, జివిఎంసి ఎఇ ఎ.నర్సింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, సొసైటీ ప్రతినిధులు అత్తిలి నాగేంద్రకుమార్, సన్యాసిరావు, సత్యనారాయణ, పాపారావు, చంద్రరాజు, లత, అనిత, అధికారులు, ఆర్‌పిలు వాలంటీర్లు పాల్గొన్నారు.

పార్కును ప్రారంభిస్తున్న మేయర్ గొలగాని, ఎమ్మెల్యే అదీప్‌రాజ్

ఒంటిపూట బడులు

వారం పొడిగించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎండ తీవ్రత ఇంకా తగ్గనందున ఒంటి పూట బడులను ప్రభుత్వం మరో వారం రోజులు పొడిగించాలని ఏపీ తల్లిదండ్రుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హేమంత్‌కుమార్ కోరారు. నూతన విద్యా విధానం ప్రకారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఉండవన్న కథనాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి మండలానికి రెండు జూనియర్ కాలేజీల ఏర్పాటు ప్రక్రియ అభినందనీయమని, బోధనా సిబ్బందిని కూడా కొరత లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఎంపిసి, బైపిసి, సిఇసితో పాటు ఒకేషనల్ కోర్సులు కూడా పెడితే ఉపయోగం ఉంటుందని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నట్లు తెలిపారు.

19న సమ్మెపై కరపత్రాల పంపిణీ

కరపత్రాలు పంపిణీ చేస్తున్న వెంకటరెడ్డి

ప్రజాశక్తి-యంత్రాంగం : జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన ఈ నెల 19న చేపట్టే సకల కార్మికుల నిరవధిక సమ్మెకు సంబంధించి కరపత్రాలను శుక్రవారం పంపిణీ చేశారు.

పెందుర్తి : వేపగుంటలోని జివిఎంసి నీటి సరఫరా విభాగం కార్మికులకు కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 19న చేపట్టే సకల కార్మికుల నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భర్తీ చేస్తున్న పోస్టులను కార్మిక కుటుంబ సభ్యులకు ఇవ్వాలని, జెసిఎల్ ఆదేశాల ప్రకారం రూ.18,500 వేతనం చెల్లించాలని, చెత్త తరలించే డ్రైవర్లు, మలేరియా, వెటర్నరీ కార్మికులకు హెల్త్ అలవెన్స్ చెల్లించాలని, సబ్బులు, నూనెలు, చెప్పులు, మాస్కులు, గ్లౌజులు, టవల్స్ సరిపడా సరఫరా చేయాలని, జిఒ 333 ప్రకారం ఏరియర్స్ ఇన్‌కమ్ టాక్స్, విలీన కార్మికుల 13 నెలల పిఎఫ్, ఈఎస్ఐ సొమ్ము చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ డిమాండ్లపై చర్చలు సఫలం కాకపోతే కార్మికులందరూ సమ్మెకు సహకరించాలని కోరారు.

గాజువాక : నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేయనున్నట్లు జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గొలగాని అప్పారావు తెలిపారు. సిఐటియు గాజువాక జోన్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోన్ కమిటీ నాయకులు గొల్ల రాము, ఎం.రాంబాబు, ఎ.లోకేష్, కె.అప్పలరాజు, గణేష్, చిన్నారావు, సత్యవతి, వరలక్ష్మి, అప్పన్న, సురేష్, క్లాప్ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా

అనకాపల్లి : జివిఎంసి అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ కార్మిక చట్టాలు, రాష్ట్ర ప్రభుత్వ జీవోలు, సర్క్యులర్లు, సమ్మె ఒప్పందాల మినిట్స్, ఎండార్స్మెంట్లు, కార్పొరేషన్ తీర్మానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీసు ఇచ్చిన ప్రతి సందర్భంలో యూనియన్‌తో చర్చించడం, మినిట్స్ రాయడంతో సరిపోతుందని, వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 18లోగా కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే నిరోధక సమ్మె చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు మాట్లాడుతూ జాయింట్ లేబర్ కమిషనర్ ఉత్తర్వులు, రాష్ట్ర ప్రభుత్వ జీవో-7 ప్రకారం రూ.18,500 వేతనం చెల్లించి, ఆప్కాస్‌లో క్లాప్ డ్రైవర్లను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొమ్మాల రాము, సోమాదుల వాసు, ఎస్.అజయ్, సింగంపల్లి నూకరాజు, బుగిడి నూక అప్పారావు, నాలుగడుగులు శివ కుమార్, పి.సతీష్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో...

అనారోగ్యంతో 'అభిజిత్' కార్మికుడు మృతి

★ యాజమాన్యం నిర్లక్ష్యంపై బంధువుల ఆగ్రహం
★ మృతదేహంతో కంపెనీ గేట్ ముందు ఆందోళన
★ మృతుని కుటుంబానికి 7.50 లక్షల పరిహారం ఇచ్చేందుకు అంగీకారం

కంపెనీ గేట్ వద్ద ఆందోళన చేస్తున్న బంధువులు, సిఐటియు, టిడిపి నేతలు, మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అభిజిత్ పరిశ్రమలో పనిచేస్తున్న రెడ్డి అప్పలరాజు (30) అనారోగ్యంతో అకాలంగా గురువారం రాత్రి మృతి చెందాడు. మండలంలో తాళ్లదిబ్బ గ్రామానికి చెందిన రెడ్డి అప్పలరాజు అభిజిత్ పరిశ్రమలో పని చేస్తున్నాడు. ఎప్పటిలాగే బుధవారం విధులకు హాజరయ్యాడు. అక్కడ పనిచేస్తుండగా అప్పలరాజుకు వాంతులు విరోచనాలు ప్రారంభమయ్యాయి. వెంటనే స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా నామ మాత్రంగా టాబ్లెట్ ఇచ్చి ఇంటికి పంపించేశారు. గురువారం నాటికి అప్పలరాజు పరిస్థితి సీరియస్ కావడంతో మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి తరలిస్తుండగా, మార్గమధ్యలో ప్రాణం విడిచాడు.

అయితే పరిశ్రమ యాజమాన్యం కనీస మానవతా దృక్పథంతో వ్యవహరించలేదు. దీంతో అప్పలరాజు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ బంధువులు గురువారం రాత్రి అభిజిత్ పరిశ్రమ ప్రధాన గేటు వద్దకు అప్పలరాజు మృతదేహాన్ని తీసుకెళ్లి పరిశ్రమ యాజమాన్యానికి విషయం తెలిపారు. అప్పలరాజు కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం చేయాలని అభ్యర్థించారు. అయినా యాజమాన్యం కనీసం పట్టించుకోలేదు. యాజమాన్యం నిర్లక్ష్యానికి నిరసనగా మృతుని బంధువులు పరిశ్రమ గేట్ ముందు ఆందోళనకు దిగారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము, టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు వారికి సంఘీభావంగా నిలిచారు. యాజమాన్యంతో చర్చలు జరిపారు. అప్పలరాజు కుటుంబానికి తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. చివరికి యాజమాన్యం దిగొచ్చి అప్పలరాజు కుటుంబానికి రూ.7.50 లక్షలు పరిహారం ఇవ్వడానికి అంగీకరించింది. దీంతో అప్పలరాజు మృతదేహాన్ని బంధువులు తమ గ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు జరిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, చిప్పాడ గ్రామ సర్పంచ్ రాజాన నాయుడు బాబు, టిడిపి మండల నాయకుడు రాజాన రామునాయుడు, ఎంద్ర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్యంతో కార్మికుల ప్రాణాలకు రక్షణ కరువు

ఈ సందర్భంగా టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎస్ఇజెడ్‌లో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలకు కనీస భద్రత కరువైందని ఆరోపించారు. ఇక్కడి పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రులు నిర్మించకపోవడం విచారకరమన్నారు. అనేకమార్లు పలు పరిశ్రమలలో ప్రమాదాలు జరిగినప్పటికీ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదన్నారు.

కొత్త భవనాలను ప్రారంభిస్తున్న వైసిపి నేత రత్నాకర్

క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న 'గుడ్ షెఫర్డ్'

ప్రజాశక్తి-అనకాపల్లి : విద్యార్థులకు విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను గుడ్ సఫర్డ్ స్కూల్ యాజమాన్యం అందిస్తుందని వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. శుక్రవారం జరిగిన గుడ్ షెపర్డ్ స్కూల్ నూతన భవన సముదాయం ప్రారంభోత్సవానికి రత్నాకర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. స్కూల్ కరస్పాండెంట్ పాల్ తండ్రి వినయానంద్‌తో తన కుటుంబానికి ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. అనకాపల్లిలో విలువలతో, మంచి నడవడిక, క్రమ శిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న సంస్థగా పేరు తెచ్చుకుందని తెలిపారు. ఈ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

50వ రోజుకు చేరిన మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి - యలమంచిలి : మండు వేసవి వడ గాల్పులతో ప్రయాణికుల్ని హడలెత్తిస్తున్న నేపథ్యంలో ఓదార్పుగా స్థానిక సదకంపట్ట దగ్గర కీర్తిశేషులు ఆడారి తులసీరావు అభిమానుల నేతృత్వంలో ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రం 50 రోజులుగా నిర్వహిస్తున్నారు. రోజుకో అభిమాని విరాళంతో మజ్జిక కేంద్రం నిర్వహిస్తూ ఆడారి అభిమానులు తమ దాతృత్వం చాటుకున్నారు. 50వ రోజుకు చేరిన సందర్భంగా శుక్రవారం నిర్వాహకుల్ని ప్రోత్సహిస్తూ మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి కేంద్రాన్ని సందర్శించి స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న దాతల్ని , నిర్వాహకులైన యల్లపు నాగనాజు, మళ్ల కన్నారావు, సతీష్‌ను అభినందించారు.

సిఎస్ఆర్ నిధులతో కల్యాణ మండపం నిర్మాణం

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని వెంకుపాలెం గ్రామంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ చొరవతో సిఎస్ఆర్ గ్రాంట్, అరబిందో కంపెనీల రూ.80 లక్షల విరాళాలతో కళ్యాణ మండపం నిర్మిస్తున్నట్టు అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు రాపేటి వెంకటేష్, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మ శ్రీ అన్నారు. గడపగడపకు ప్రభుత్వంలో భాగంగా శుక్రవారం మండలంలోని పి భీమవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. కేబి రోడ్ నుంచి, గోన్నవానిపాలెం పాలెం వరకు తారు రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లారు. మూడు నెలల లోగా ఈ రోడ్డు నిర్మించడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. శ్రీరాంపురంలో యాదవ వీధిలో అసంపూర్తిగా నిర్మించి ఉన్న రామాలయానికి సహకరించాలని స్థానిక నాయకులు కోరారు. గుడి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీకి ఇప్పుడు వరకు రోడ్డు సదుపాయం లేదని, రోడ్డు నిర్మించాలని, ఎస్సీ కాలనీ బౌండరీని గుర్తించాలని ఆ కాలనీ వాసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాకారపు నాగేశ్వరి దేవి నాగరాజు, జడ్పిటిసి దొండా రాంబాబు, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, స్థానిక సర్పంచ్ పెనుపోలు రామనాయుడు, గొంపా చినబాబు, వైసిపి నేత కొల్లిమల్ల అచ్చిం నాయుడు, దేవర అప్పారావు, కోరుకొండ అప్పలనాయుడు, ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సువర్ణ రాజు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

వరి సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

రిలయన్స్ ఫౌండేషన్, కొండంపూడి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వరిలో కొత్త వంగడాల ఎంపిక, వరిసాగు పద్ధతులు, భూసార పరీక్ష, చిరుసంచులపై అవగాహన, మట్టి నమూన సేకరించే విధానం గురించి శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.రాజు కుమార్ వరిలో కొత్త వంగడాల ఎంపిక గురించి వివరించారు. పి.బాబు వరిసాగు పద్ధతులు, భూసార పరీక్ష, గురుంచి తెలియజేశారు. డాక్టర్ ఎన్.కిషోర్, ఎన్.సత్తిబాబు చిరూసంచుల గురుంచి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ జిల్లా మేనేజర్ జి. తిరుమలరావు, రాము, 60 మంది రైతులు పాల్గొన్నారు.

లెప్రసీ వ్యాధిగ్రస్తులకు చెప్పుల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి

డిపిఎమ్ఆర్ క్యాంపెయిన్‌లో భాగంగా లెప్రసీ వ్యాధిగ్రస్తులకు శుక్రవారం తుమ్మపాల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన చెప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్.వాణీ జగదీశ్వరి, సిహెచ్ఓ డి.శారద, ఎంపీహెచ్ఈఓ జమ్ము శ్రీనివాసరావు, ఎంపిహెచ్ఎస్ బి. సంగమ్, ఎం మాణిక్యాంబ, ఎస్‌టి ఎల్ పెంటయ్య, పీహెచ్ 2 బి సత్య సుధ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దిశా యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-సబ్బవరం

మండల కేంద్రంలోని రిలయన్స్ మార్ట్, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో దిశా యాప్‌పై సిఐ పి రంగనాథం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలకే పరిమితం కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఆపద సమయంలో దిశ యాప్ ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. అనంతరం ఆయన పలువురితో దిశ యాప్ డౌన్లోడ్ చేయంచారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్. సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డౌన్‌లోడ్ చేసుకున్న దిశా యాప్‌ను చూపుతున్న మహిళలు

సిసిఆర్‌సి మార్పు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

సమావేశంలో పాల్గొన్న పలు సంఘాల నాయకులు

ప్రజాశక్తి- అనకాపల్లి

సిసిఆర్‌సి మార్పు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పలు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక దొడ్డి రాము నాయుడు కార్మిక కర్షక నిలయంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పదిమందికి కూడా గుర్తింపు కార్డులు అందలేదని, ఈక్రాప్ కూడా సాగుదారుని పేరు మీద నమోదు కాలేదని, పంట నష్ట పరిహారం సైతం నష్టపోయిన కౌలు రైతులకు కాకుండా భూ యజమానికే చెందుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, ఎరువులు, ఇన్‌పుట్ సబ్సిడీ సైతం పంటలు పండించని భూస్వాములే పొందుతున్నారని తెలిపారు. రైతు భరోసా సైతం కౌలు రైతులకు అందడం లేదని, దీని వల్ల కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుల సమస్యలపై టిడిపి, జనసేన పార్టీల వైఖరి తెలియజేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు రైతులకు వ్యతిరేకంగా భూస్వాములకు అనుకూలంగా వ్యవహరిన్నాయని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కౌలు రైతుల రక్షణ కోసం తగిన చట్టాలు తేవాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, రైతు రుణమాఫీ కోసం కేరళ తరహా చట్టాన్ని దేశవ్యాప్తంగా తేవాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో రైతు నాయకులు ఎ.బాలకృష్ణ బాలు గాడి, బుజ్జి, బత్తిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇకెవైసి వైఫల్యాలపై ఆర్‌బికెల్లో సంప్రదించాలి

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, జెసి తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి

రైతు భరోసా, పిఎం కిసాన్ ఈకేవైసీ చెల్లింపుల్లో జరిగిన వైఫల్యాలను రెండు మూడు రోజుల్లో రైతు భరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ముఖ గుర్తింపు, ఆధార్ సీడింగ్, ఎన్పీసీఐ లింకేజీ సరిచేసుకొని రైతులు ఖాతాల్లో నగదు జమ అయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి సూచించారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ చిక్కాల రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రవి, చిక్కాల రామారావు మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణలో సిహెచ్ యాప్‌లో రైతుల నమోదు ప్రక్రియ, 14వ విడత పిఎం కిసాన్‌కు ఇంకా 28,020 మంది ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. 2,875 మంది కౌలు రైతులకు కౌలు రైతు హక్కు పత్రాలను ఇచ్చేందుకు లక్ష్యంగా నిర్ణయించామని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. జగనన్న పాల వెల్లువ పథకంలో ఎక్కువ యూనిట్లు గ్రౌండ్ అయ్యేలా చూడాలని రామారావు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, మత్స్యశాఖ, జిల్లా ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ, నీటిపారుదల శాఖ, ఏపీఎంఈపి, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నాగ దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న నాగదుర్గమ్మ అమ్మవారి ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. దీనిని రూరల్ సీఐ రవికుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పలకా యశోద రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్రి సన్యాసినాయుడు, మళ్ల సురేంద్ర, ఆలయ చైర్మన్ బుద్ధ నాగేశ్వరరావు, సెక్రెటరీ పొలమర శెట్టి కాళిదాస్, కోశాధికారి దాడి పరదేశి నాయుడు పాల్గొన్నారు.

కారి చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి -సబ్బవరం : ఉపాధి హామీ పథకం కింద మండలంలోని బంగారమ్మ పాలెం పంచాయితీ శివారు సిరసపల్లి రెవిన్యూ పరిధిలోని కారి చెరువు అభివృద్ధి పనులను సర్పంచ్ దాడి లావణ్య కన్నం నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కారి చెరువులో చేపల పెంపకం నిమిత్తం 6లక్షల నిధులతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చేపల పెంపకం వల్ల గ్రామానికి ఆదాయం, కూలీలకు ఉపాధి లభిస్తుందని చెప్పారు.

19, 20 తేదీల్లో స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపిక

ప్రజాశక్తి-కె.కోటపాడు : కడపలోని డాక్టర్ వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్లో 2023-24 విద్యా సంవత్సరానికి 4, 5 తరగతిల్లో ప్రవేశానికి బాల బాలికలకు ఈ నెల 19, 20 తేదీల్లో ఎంపిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో కె.శచిదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతికి 40 సీట్లు, ఐదవ తరగతికి 11 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 3, 4 తరగతిల్లో పూర్తి చేసిన బాల బాలికలను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కె.కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 19న బాలురకు, 20న బాలికలకు ఎంపిక పరీక్షలు ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు ముందుగా తమ పుట్టిన తేదీ ధ్రువపత్రం, స్టడీ సర్టిఫికెట్ తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు.

రైతు కూలీ సంఘం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -అనకాపల్లి : ఈ నెల 18వ తేదీన అనకాపల్లిలో జరుగు రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) జిల్లా మహాసభ పోస్టర్‌ను స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు మాట్లాడుతూ ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ, సహాయ కార్యదర్శి దంతులూరి వర్మ, 'కార్మిక నగారా' పక్ష పత్రిక ఎడిటర్ ఆడారి అప్పారావు ప్రసంగిస్తారని తెలిపారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజల ఉపాధిని దెబ్బతిందని తెలిపారు. సంఘం నాయకులు పైలా రమేష్, సభ్యులు కరణం సత్యనారాయణ, గుర్రం కృష్ణ, ఎన్.భాస్కర్ రావు, కె.రామారావు, శంకర్, పాల్గొన్నారు.

25 వరకు సెలవులు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎండల తీవ్రత నేపథ్యంలో ఈ నెల 25వ తేదీ వరకు పాఠశాలలకు సెలవలు ప్రకటించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్ వెంకట లక్ష్మమ్మకు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోయిన భాను మూర్తి యాదవ్ మాట్లాడుతూ గడచిన 15 రోజులుగా ఎండలు తీవ్రంగా ఉన్నాయని, అయినా ప్రభుత్వం జూన్ 12 నుండి పాఠశాలలు పున: ప్రారంభించిందని తెలిపారు. గత 4 రోజులుగా తీవ్రమైన ఎండ, ఉక్క పోత అధికంగా ఉండటం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాళ్ళ సత్యనారాయణ, సేనాపతి రాజు, కెవి మాణిక్యం పాల్గొన్నారు.

30 వరకు వేసవి సెలవులు ప్రకటించాలి

ఎండల తీవ్రత వల్ల 43 నుంచి 47 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈనెల 30 వరకు వేసవి సెలవులు ప్రకటించాలని ఉత్తరాంధ్ర చర్చావేదిక నాయకులు బుద్ధ రాజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఒకటి నుండి ఏడో తరగతి వరకు స్కూల్ పిల్లలకు సెలవులు ఇవ్వాలని కోరారు. ఈ ఎండ తీవ్రతకు పిల్లలకు ఏమైనా అయితే ప్రభుత్వం నైతిక బాధ్యత వహించవలసి వస్తుందని స్పష్టం చేశారు.

ఎండ తీవ్రత తగ్గే వరకు సెలవులు ఇవ్వాలి

అచ్యుతాపురం : ఎండల వేడి తీవ్రత తగ్గే వరకు పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మిట్ట మధ్యాహ్నం 12.30 గంటలకు తిరిగి స్కూల్ నుంచి ఇంటికి రావడంతో పిల్లలు ఎండ వేడి, వడగాల్పులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడదెబ్బకు గురై పిల్లలకు ఏమైనా జరిగినట్లయితే దానికి బాధ్యులు ఎవరని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అందువల్ల ఎండలు తగ్గేంత వరకు సెలవులు ఇవ్వాలని కోరుతున్నారు.

అధిక బరువుతో ప్రయాణిస్తున్న లారీల అడ్డగింత

అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న అధికారులకు ఫిర్యాదు

లారీని అడ్డుకున్న పెదపాడు గ్రామస్తులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

కసింకోట మండల నుంచి అధిక బరువుతో గ్రావెల్ లోడుతో వస్తున్న ఐదు లారీలను శుక్రవారం ఉదయం 5.30 గంటలకు పెదపాడు గ్రామం వద్ద ఆ గ్రామానికి చెందిన రైతులు, జెడ్పిటిసి మాజీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యాన అడ్డుకున్నారు. అధిక బరువుతో వచ్చే బెంజ్ లారీలను మోసే శక్తి తమ గ్రామానికి చెందిన బ్రిడ్జికి లేదని, ఇలాగే లారీలు ప్రయాణిస్తే నేడే రేపో బ్రిడ్జి కూలిపోయే పరిస్థితి వస్తుందని వారు పేర్కొన్నారు. రాత్రి సమయాల్లో కొన్ని రోజులుగా అధిక బరువుతో కూడిన బెంజ్ లారీల్లో శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జిపై నుంచి గ్రావెల్ తరలిస్తున్నారని, లారీ డ్రైవర్లకు ఎంత చెప్పినా వినిపించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ బ్రిడ్జిపై నుంచి పొలాల నుండి తమ పంట పలసాయాన్ని తెచ్చుకుంటామని, పశువులు, పంట పొలాలకు గ్రామస్తులు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు.

ఈ సమయంలో వేయింగ్ సీట్లు చూపించాలని జెడ్పిటిసి మాజీ సభ్యుడు శ్రీనివాసరావు అడగ్గా తమ వద్ద ఎటువంటి రికార్డులు లేవని డ్రైవర్లు బదులిచ్చారు. అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న బెంజ్ లారీలపై శ్రీనివాసరావు గ్రామ రెవెన్యూ అధికారికి, మండల తహశీల్దారకు ఫిర్యాదు చేశారు. అయితే ఉదయం 8.30 గంటలల సమయంలో ఆన్లైన్లో 16వ తేదీన నమోదు చేసి ఆ ట్రిప్ సీట్లను చూపించి అక్రమంగా గ్రావెల్ తరలించేశారు. ఉదయం 5.30 గంటలకు లారీలు పట్టుకుంటే 8.30కు ట్రిప్షీట్లు ఆన్లైన్లో చేయడంలో అధికారులు అతుత్సాహం ఏమిటని శ్రీనివాసరావు ప్రశ్నిస్తున్నారు. దోచుకోవడమే ధ్యేయంగా వైసిపి నాయకులు పనిచేస్తున్నారని, వారు చేసే ఆక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని శ్రీనివాసరావు ఆరోపించారు.

'జగనన్న ఆణిముత్యాలు' బహుమతుల ప్రదానం

ఆణిముత్యాలు బహుమతులు పొందిన విద్యార్థులతో ఎమ్మెల్యే తదితరులు

ప్రజాశక్తి- చోడవరం

పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో నియోజకవర్గ స్థాయిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పథకంలో భాగంగా చోడవరం బాలికల హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిచ్చి ఖర్చు చేస్తుందని తెలిపారు. ప్రైవేటు విద్యకు దీటుగా విద్యార్థులను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తకోట : చోడవరంలో జరిగిన జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో అవార్డులకు కొత్తకోట జూనియర్ కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక అయ్యారు. వీరిద్దరికీ 15వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని ప్రిన్సిపాల్ సాయి కుమార్ సమక్షంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ అందజేశారు.

పరవాడ : మండలంలోని వెన్నలపాలెం ఎసి కళ్యాణమండపంలో జగనన్న అణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా మెరిట్ విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ బహుమతుల ప్రదానం చేశారు. నియోజకవర్గంలో పదవతరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు, తృతీయ బహుమతిగా రూ.5 వేలు, ఇంటర్మీడియట్‌లో నాలుగు గ్రూపుల నుండి మొదటి స్థానంలో నిలిచిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, వైసిపి నాయకులు కోన రామరావు, చుక్క రాము నాయుడు, ఎంపిడిఓ హేమ సుందరరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : మండలంలోని అరబ్బుపాలెం గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం జరిగింది. స్థానిక ముసలి తల్లి అమ్మవారు గుడి దగ్గర సిసి రోడ్డు, ప్లాట్ ఫారం పనులు ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసి నిధులు రూ.9 లక్షలు మంజూరు కావడంతో వాళ్ల చేతుల మీదగా పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, స్థానిక ఎంపీటీసీ బొడ్డేడ బుజ్జి, సర్పంచు బొడ్డేడ శ్రీనివాసరావు, పోలిమేర పూర్ణచంద్ర గణేశ్వర రావు, మునగపాక ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్, మునగపాక కోనపల్లి రామ్మోహన్రావు పాల్గొన్నారు.

విశాఖ ప్రశాంతతను దెబ్బతీసిన వైసిపి

ప్రజాశక్తి- అనకాపల్లి : విశాఖ మహా నగరం ప్రశాంతతకు, ఆహ్లాదానికి చిరునామాగా ఉండేదని, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నగర ప్రశాంతత దెబ్బతిని నేరగాళ్లకు అడ్డాగా మారిందని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నేరగాళ్ల పడగ నీడలో విశాఖ ఉందని, రౌడీషీటర్ల బృందాలు, దందాలు భూకబ్జాలు, సెటిల్మెంట్లకు అడ్డాగా మారిందని పేర్కొన్నారు. విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ కుటుంబ సభ్యులకు రక్షణ కరువైతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వైసిపి అధికారం చేపట్టిన వెంటనే వేరే ప్రాంతానికి చెందిన ముఠాలు, అధికార పార్టీ పెద్ద తలకాయలు, విశాఖలో గెద్దల్లా వాలిపోయి విలువైన భూములపై కన్నేసి వాటిని తమ అధీనంలోకి తెచ్చుకుంటున్నారన్నారు. పోలీసులు అధికార వైసిపి నాయకుల సేవలో తరిస్తుస్తూ నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణను విస్మరిస్తున్నారని విమర్శించారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఈ ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం పాఠ్య పుస్తకాలు పాఠశాలలో అమ్మకూడదని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాల పేరుతో అదనంగా భారీ ఎత్తున ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు.

జగనన్న విద్యా కానుక కిట్లు అందజేస్తున్న ఎంపిపి గోవిందరావు

జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని ఏటికొప్పాక జిల్లాపరిషత్ హైస్కూల్లో జగనన్న విద్యా కానుక కిట్లును ఎంపిపి బోదెపు గోవిందరావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక కానుక సత్ఫలిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మండలంలో అత్యంత ప్రతిభ కనబరచి డిటివిడి.భవానిని సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సంధ్యారాము, సర్పంచ్ బజంత్రీల లక్ష్మి, ఎంపిటిసి అచ్చియ్యనాయుడు, వైసీపీ నాయకులు కరణం రవి, త్రినాధరావు, కౌన్సిలర్ వెంకట్రావు, ఉప సర్పంచ్ సింహాచలం, దేవరపల్లి రమణ, మొల్లేటి ప్రసాద్, గెంజి లోవరాజు, కన్వీనర్ కుమారి, హెచ్‌ఎం సత్యనారాయణ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని కొత్తూరు రామాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జగనన్న విద్యా కానుక కిట్లను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ భీశెట్టి వరాహ సత్యవతి, ఎంపిపి గొర్లి సూరిబాబు పంపిణీ చేశారు. ఇంటింటికి డాక్టర్ మెడికల్ క్యాంపును సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సప్పరపు లక్ష్మీ ప్రసన్న, వైసిపి మండల కార్యదర్శి భీశెట్టి జగన్, స్కూల్ కమిటీ చైర్మన్, వార్డ్ మెంబర్లు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

తగరపువలస : భీమిలి మండలం తాటితూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం జగనన్న విద్యా కానుక (జెవికె) కిట్లును సర్పంచ్ సిరిగిడి సంతోషి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం డొకర శ్రీనివాసరావు, ఎస్‌ఎంసి చైర్మన్ సరగడ రవికుమార్, ఉపాధ్యాయులు టిఎస్‌వి.ప్రసాదరావు, కె.మురళీధర్, తారకేశ్వరరావు, సూర్యనారాయణ, శ్రీనివాసరావు, శేఖర్, ప్రభావతి, సునీత, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు నివారించాలి

ప్రజాశక్తి - పరవాడ : మండలంలో నిత్యం కరెంట్ కోతలు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే విద్యుత్ కోతలు నివారించాలని టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్న శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలు నిరంతరం కొనసాగుతున్నాయని, రాత్రి, పగలు తేడా లేకుండా కోత విధిస్తున్నారని, కరెంట్ ఎప్పుడు పోతుందో ఎంత సేపు ఉండదో కూడా తెలియడం లేదని, రోజుకి 5 నుండి 10 గంటలు కరెంట్ కోత విధిస్తున్నారని తెలిపారు. సబ్ స్టేషన్‌లో 500 ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటం వల్ల కెపాసిటీ సరిపోక ట్రిప్ అయిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకొని విద్యుత్ కోతలను నివారించాలని, లేకుంటే పరవాడ సబ్ స్టేషన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రామంలో ఇటీవల భవన నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు భవనం నుంచి కిందపడి గాయాలైన తాపీ మేస్త్రి తుంపాల శంకర్‌కు జనసేన పార్టీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. జనసేన నియోజవర్గ నాయకులు రూ.22,600 సమకూర్చగా, ఆ మొత్తాన్నిఆ పార్టీ నాయకులు రాయపురెడ్డి కృష్ణ, ఉగ్గిన త్రినాథ్ శుక్రవారం శంకర్ ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకొనేందుకు జనసేన పార్టీ నాయకులు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జివి.మూర్తి, గుమ్మడి సంతోష్, మజ్జి కృష్ణ, బాలిపోయిన సంతోష్, రాజి నారాయణమూర్తి, కుంచ మణికంఠ, మారపరెడ్డి శివ, కుంచ అంజిబాబు, నాగులపల్లి మహేష్, రాజి చిన్ననాయుడు, చుక్క నారాయణమూర్తి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న జనసేన నాయకులు

అభివృద్ధి పనులకు ప్రాధాన్యత

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు

ప్రజాశక్తి-మాడుగుల:అభివృద్ధి కార్యక్రమాల అమలులో వైసిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందు వుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శుక్రవారం గొట్టివాడ అగ్రహారంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. గ్రామంలో ప్రాధాన్యత పనుల కోసం రూ.20 లక్షలు మంజూరు చేశామని, కమ్యూనిటీ హాల్, దేవాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. నాడు నేడు పనులలో భాగంగా శిలాఫలకం ఆవిష్కరించారు. ప్రతి ఇంటికి మంచి నీరు సరఫరా జల జీవన్ మిషన్ పథకానికి 70 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. 30 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న అదనపు ట్యాంకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంను సందర్శించి సామూహిక సీమంతంలో పాల్గొన్నారు. 68 మందికి జగనన్న ఇల్లు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రమణమ్మ, ఎంపిపి పెదబాబు, వైస్ ఎంపిపి లు రాజారామ్,కొత్తపల్లి శ్రీనివాస్,ఎంపీడీఓ మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న బూడి

ముగిసిన ఆలయ వార్షికోత్సవాలు

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట శ్రీదుర్గాదేవి ఆలయ 13వ వార్షికోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిసాయి. 15న అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు, మహా చండీ యాగం నిర్వహించగా 16న 108 లీటర్లతో అమ్మవారి మహా క్షీరాభిషేకం, పంచామృత అభిషేకములు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలతో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు కొత్తకోట పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్దేత్తున బారులు తీరారు. ఈ నెల 18న ఆలయం వద్ద మహా శాంతి అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకుడు వేపా రామకృష్ణ కిషోర్ తెలిపారు.

20న చలో విజయవాడ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఈనెల 20న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ)అనకాపల్లి జిల్లా అధ్యక్షులు రమణ పిలుపునిచ్చారు. నర్సీపట్నంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలో విజయవాడ కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఏళ్ల తరబడి తమ సమస్యలు విన్నవించుకుంటున్నా ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడం బాధాకరంగా ఉందన్నారు. పెండింగ్లో ఉన్న క్లైమ్ను వెంటనే పరిష్కరించాలని, సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణ, గణేష్, నర్సింగరావు పాల్గొన్నారు.

గిరిజన గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

వినతిపత్రాన్ని ఇస్తున్న అప్పలరాజు

ప్రజాశక్తి- కోటవురట్ల: అనుకు గిరిజన గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టక పోవడంతో గిరిజన ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శుక్రవారం సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు అప్పలరాజు అనుకు గిరిజన ప్రాంత వాసులతో కలిసి ఎంపీడీవో కాశీ విశ్వనాథరావుకి వినతి పత్రం అందజేశారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన గ్రామమైన అణుకు గ్రామానికి వెళ్లాలంటే గొట్టువాడ నుండి ఆరు కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించాల్సి ఉంటుందని రోడ్డు మార్గం సక్రమంగా లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాల భవనం చేపట్టి ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఆరో తరగతి నుంచి చదువుకునే విద్యార్థులు మండల కేంద్రం 12 కిలోమీటర్లు రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గిరిజన గ్రామాలైన అనుకు, కోదండ రామాపురం, తడపర్తి గ్రామాలకు రోడ్డు మార్గం సక్రమంగా లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రధానంగా వైద్య సేవలు పొందేందుకు, నిత్యావసర వస్తువులు తీసుకు వచ్చేందుకు అవస్థలు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు డేవిడ్రాజు, ఈ ప్రాంత వాసులు నానాజీ, కొండబాబు, సూరిబాబు, టి శ్రీను, వాసు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్డి వెంకటనారాయణ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.ప్రభుత్వ అందిస్తున్న పోషకాహారాన్ని పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు సకాలంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

గ్రామంలో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్ర నిర్వహణ పక్కాగా అమలు చేసి, గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చి దిద్దాలని సూచించారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

లబ్ధిదారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ అంబేద్కర్

'ఆ స్థలాల్లో గృహాలు కట్టుకోలేం'

- తహశీల్దార్కు లబ్ధిదారుల వినతి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని వేంపాడులో జగనన్న హౌసింగ్ కాలనీ లబ్దిదారులతో శుక్రవారం తహసీల్దార్ అంబేద్కర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా లబ్దిదారుల అభిప్రాయం తెలుసుకున్నారు. గ్రామానికి దూరంగా నివసించడానికి అవకాశం లేని స్థలాన్ని జగనన్న కాలనీకి కేటాయించారని, ఆ స్థలంలో ఇల్లు కట్టుకొని జీవించలేమని లబ్దిదారులు ముక్తకంఠంతో అధికారులకు స్పష్టం చేశారు.ఈ మేరకు తహసీల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరోచోట స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు, డీటీ నీరజ, సర్పంచ్ సూకరత్నం, మణి రాజు,హౌసింగ్ ఏఈ రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యాధికారి

బాల్య వివాహాలతో అనర్థాలు

ప్రజాశక్తి-మాడుగుల:బాల్య వివాహాలతో అనర్థాలు తలెత్తుతాయని కేజే పురం వైద్యాధికారి ప్రసాద్ పాత్రుడు అన్నారు. విశాఖకు చెందిన కెన్ ఫౌండేషన్ అధ్వర్యంలో శుక్ర వారం కేజే పురంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక యుగంలో బాల్య వివాహాలను ప్రోత్సహించడం తగదని అన్నారు. అంతరిక్షంలోకి మహిళలు అడుగుపెడుతున్నారని, ఇలాంటి నేపథ్యంలో బాల్య వివాహాలు సరి కాదని అన్నారు. కెన్ ఫౌండేషన్ నిర్వాహకులు లాస్య శ్రీ మాట్లాడుతూ, బాలికలకు బాల్య వివాహాలు చేసి, భవిష్యత్ను అంధకారంలోకి నెట్టవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది లలిత, శ్రావణి, లక్ష్మి, అచ్యుతమ్మ, ఉపాధ్యాయులు చంద్రరావు, మహిళా పోలీస్ సంధ్య, సాహస్ పాల్గొన్నారు.

వైసిపి పాలనలో ప్రతి గడపకూ లబ్ధి

ఎమ్మెల్యేలు బాబూరావు, ఉమాశంకర్ గణేష్

పథకాల కరపత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

ప్రజాశక్తి-నక్కపల్లి:జగనన్న పాలనలో ప్రతి గడపకు లబ్ది చేకూర్చడం జరిగిందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో మూడవ రోజు శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, జడ్పీటిసి కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, ఈశ్వరరావు, నాయకులు నరసింహమూర్తి, కొప్పిశెట్టి హరి, శేషారత్నం, సత్తిబాబు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు .

గొలుగొండ:ప్రజా రంజక పాలన సీఎం జగన్తోనే సాధ్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ తెలిపారు. మండలం పరిధిలో పాకలపాడు పంచాయతీ శివారు దిబ్బలపాలెం, వెంకటరాంపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరుపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మఒడి, ఆసరా, పింఛన్లు, వసతి దీవెన, సున్నా వడ్డీ, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలు అందుతుండటంతో ప్రతీ ఇంటా పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండలం సచివాలయాల కన్వీనర్ పాణి శాంతారావు, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, స్థానిక సర్పంచ్ రాజన్న పద్మావతి, మండలం వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి పత్తి రమణ, యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, సేవాదళ్ అధ్యక్షులు రమేష్, పిఏసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపిటిసిలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు పాతమల్లంపేటలో

మండలంలోని పాతమల్లంపేట గ్రామంలో ఈ నెల 17న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైసిపి అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ తెలిపారు.

పథకాల కరపత్రాలు ఇస్తున్నఎమ్మెల్యే

మాట్లాడుతున్న పశు వైద్యాధికారి

పశు బీమాతో ప్రయోజనం

ప్రజాశక్తి-చీడికాడ:పాడి రైతులందరూ పశు బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఖండివరం పశు వైద్య అధికారి సిహెచ్ గణేష్ అన్నారు. అప్పలరాజుపురం గ్రామ సచివాలయంలో పాడి రైతులతో పశు విజ్ఞాన బడి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా "వైయస్సార్ పశు భీమా" పథకాన్ని ప్రవేశపెట్టిందని పాడి రైతులందరూ ఒక పశువుకి 384/- రూపాయల చొప్పున ప్రీమియం కడితే మూడు సంవత్సరాలు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. గొర్రెలకు, మేకలకు, పందులకు బీమా వర్తిస్తుందని చెప్పారు.వేసవికాలంలో పశువుల పట్ల తీసు కోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకులు మార్తా శ్రీనివాసరావు, శరగడం శేషు, గంగు నాయుడు, పాడి రైతులు పాల్గొన్నారు.

ఉపాధికి నిధుల కేటాయింపు పెంచాలి

మాట్లాడుతున్న అప్పలరాజు

ప్రజాశక్తి -నక్కపల్లి: మండుటెండలో కష్టపడి పని చేస్తున్న ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు పెంచాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. మండలంలోని ఉపమాక పంచాయతీ శివారు కొర్రవానిపాలెం గ్రామంలో ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వ్యవసాయ పనులు లేని ఇటువంటి సమయంలో వ్యవసాయ కూలీలను ఆదుకుంటున్న ఈ చట్టానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయింపులు పెంచాలని, ప్రస్తుతం జాబ్ కార్డుకు కేవలం 100 రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారని తెలిపారు. సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు రూ. 600 కూలీ చెల్లించాలని కోరారు. వేసవి అలవెన్సులు, పనిముట్లకు అదనంగా గతంలో ఇచ్చిన విధంగా డబ్బులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: మండలంలో శుక్రవారం భీమవరం, కొరుపోలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, బడ్జెట్లో పూర్తిగా నిదులు తగ్గించడంతో తక్కువ కూలి చెల్లిస్తున్నారన్నారు. సమ్మర్ ఎలవెన్స్, మంచి నీరు, తట్ట, గునపాం, పారలకు డబ్బులు ఇవ్వాలన్నారు. మెడికల్ కిట్లు, టెంట్లు అందుబాటులో ఉంచాలన్నారు.

మాట్లాడుతున్న సత్యనారాయణ

అంగన్‌వాడీల ఆందోళన

ప్రజాశక్తి-కొత్తకోట: సమస్యలు పరిస్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు శుక్రవారం ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించాలని గత కొంతకాలంగా అంగన్వాడీలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. రకరకాల యాప్‌లతో పనిభారం పెంచిందన్నారు. పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషన్, అధికారులు, రాజకీయ నాయకులు కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే వచ్చే నెల 10,11 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కనీసవేతనం రూ.26వేలకు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్, హెల్పర్ల ప్రమోషన్ వయోపరిమితి 50ఏళ్లకు పెంచాలని తదితర డిమాండ్ల లతో కూడిన వినతిపత్రాన్ని పిఒ ఉషారాణి కు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సత్యవతి, సెక్టార్ లీడర్లు సత్యవేణి, అమ్మాజీ, కాంతం, కొండమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు

వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

మ్యాప్‌ను పరిశీలిసున్న డిఎల్‌పిఒ

పక్కాగా గ్రామకంఠం సర్వే

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని పెదదొడ్డుగల్లు గ్రామంలో చేపడుతున్న గ్రామ కంఠం సర్వేను శుక్రవారం డిఎల్‌పిఓ ఎస్ఎస్ఎస్ఎన్ మూర్తి పరిశీలించారు. మ్యాప్ ద్వారా సర్వేకు సంబంధిం చిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామకంఠం సర్వేను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. గ్రామకంఠంలో ఉన్న ఇల్లు, ఖాళీ నివేసిన స్థలాలు, ఇతర కట్టడాల వివరాలను పక్కగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి వెంకట నారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ బేగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఈ - ఆటోలు ప్రారంభం

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్: స్థానిక అబీద్ సెంటర్లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం ముందు 10 ఈ-ఆటోలను ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ జెండా ఊపి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, చెత్తను సేకరించడానికి పురపాలక సంఘంనకు ఈ ఆటోలను మంజూరు చేయడం జరిగిందని, ఇందులో తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆటోలను వినియోగించడంతో కమర్షియల్ ప్రాంతంలో ఒక్కొక్క షాప్ నుండి రూ.100, రెసిడెన్షియల్ ప్రాంతంలో ప్రతీ ఇంటీ నుండి రూ.60 వినియోగ రుసుముగా సేకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కొనేటి రామకృష్ణ, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి పాల్గొన్నారు.

గిరిజనేతరుల పట్టాలు రద్దు చేయాలి

ప్రజాశక్తి-రోలుగుంట: జగనన్న భూ రీ సర్వేలో గిరిజన భూములు గిరిజనేతరులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలని శుక్రవారం రోలుగుంట మండలం పనసలపాడు గ్రామంలో ఆదివాసి గిరిజనులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు మాట్లాడుతూ, రోలుగుంట మండలం పనసలపాడు రెవెన్యూ పరిధిలో 12 ఆదివాసి గిరిజన భగతా కుటుంబాలు(ఎస్టీ) తన వారసత్వ భూములో వరి, చెరుకు వంటి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. సర్వేయర్లు రైతుల భూమి వివరాలతో పాటు ల్యాండ్ పార్సల్ నెంబర్ (ఎల్‌పిఎన్) రైతులకు అందజేయాలని, సర్వే పూర్తయిన తర్వాత(డిఎల్ఆర్) క్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ రెవిన్యూ గ్రామంలో 9(2) నోటీస్ ఇచ్చి వారి అంగికర పత్రం సంతకం పెట్టి ఇవ్వాల్సి ఉందన్నారు. 15 రకాలైనటువంటి రూల్స్ పాటించవలసి ఉంటుందని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, తహశీల్దార్ కుమ్మక్కై గ్రామసభ పెట్టకుండా సర్వే నెంబర్ 8-1. 6-9 లో ఎస్ఎఫ్ఏ రికార్డు ప్రకారంగా గిరిజనుల పేరు మీద ఉందని, జగనన్న భూ-రీ సర్వేలో గిరిజనేతరులు మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు తమటపు సత్యనారాయణ, ఒక నలుగురికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారన్నారు. సర్వే నెంబర్ 6-1లో 10 గిరిజన కుటుంబాలు గత వారసత్వంగా సాగు చేస్తున్నారని, వీరికి పట్టాలు ఇవ్వాల్సింది పోయి గిరిజనేతలకు ఇవ్వడం ఏమిటన్నారు. ఈ విషయంపై నర్సీపట్నం ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి గిరిజనేతలకు పట్టా భూములను డిస్పేండ్ నమోదు చేశామని, పట్టాలు గిరిజనేతలకు ఇవ్వలేదని చెబుతున్నారన్నారు. ఆర్ఓఆర్ రిజిస్టర్ ప్రకారంగా గిరిజనేతలకు పట్టాలు ఇచ్చినట్టుగా చూపిస్తున్నారని, తక్షణమే రద్దు చేయాలని, దీనిపై జాయింట్ కలెక్టర్ సమగ్రమైన విచారణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజనులు గెమ్మెలి చిన్నబ్బాయి, జి.మచ్చికొండ, గెమ్మెలి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పనసలపాడులో గిరిజనులు ఆందోళన

నినాదాలు చేస్తున్న గిరిజనులు

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

దిశ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి -చీడికాడ: మండలం కేంద్రంలో పోలీస్ శాఖ సిబ్బంది దిశ యాప్ పై అవగాహన కల్పిస్తున్నారని ఎస్ఐ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసంఘటిత సంఘటనలను అరికట్టడానికి దిశా యాప్ ఉపయోగపడుతుందని, యువతకు, పెద్దలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు.

తహశీల్దార్‌గా వరహాలు

ప్రజాశక్తి-రోలుగుంట: మండల తహశీల్దార్‌గా కె.వరహాలు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా రావికమతం డిటిగా పని చేస్తున్న వరహాలు పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అర్హులైన ప్రతీ ఒక్కరికి చేరువ చేస్తానన్నారు. అనంతరం ఆయన సిబ్బందితో సమావేశమయ్యారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న తహశీల్దార్

నిర్మానుష్యంగా పల్లె రహదారి

ఎండలతో జనం విలవిల

ప్రజాశక్తి-నక్కపల్లి : రోజుంోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం విలవిలలాడుతున్నారు. పది రోజుల నుండి భానుడు భగభగ మండిపోవడంతో ఎండ వేడిమికి తట్టుకోలేక జనం అల్లాడుతున్నారు. శుక్రవారం భానుడు ఉగ్రరూపం దాల్చాడు. 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. రాత్రి 7 గంటలైనా వేడి గాలులు తగ్గక పోవడంతో జనం ఇళ్లల్లో ఉండలేక బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు ఎండవేడికి తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యార్థులు ఉదయం పాఠశాలకు వెళ్లి 11,12 గంటల మధ్య తిరిగి ఇళ్లకు వెళ్లే సమయంలో ఎండ తీవ్ర తీవ్రతకు తట్టుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎండకు భయపడి జనం పెద్దగా బయటకు రాకపోవడంతో ప్రధాన కూడళ్ళు, జాతీయ రహదారి నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి- నక్కపల్లి: మండలంలోని పెదతీనార్ల గ్రామానికి చెందిన హత్య కేసు నిందితుడు మేరుగు లోవరాజును శుక్రవారం అరెస్టు చేసినట్లు సీఐ నారాయణరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మధ్యాహ్నం విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడారు. మండలంలో పెదతీనార్ల గ్రామానికి చెందిన మృతుడు కారే రమణ చేపల వేట చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మృతుడు కారే రమణ తాత, ముద్దాయి మెరుగు లోవరాజు తాత ఇరువురు అన్నదమ్ములు. ఇరువురు ఆస్తి పంపకాల్లో మేరుగు లోవరాజు కుటుంబానికి 60 సెంట్లు భూమి ఎక్కువగా వచ్చిందని ఆ భూమి తనదని కారే రమణ (మృతుడు) ఈ విషయమై తరచూ గొడవలు పడేవారు. ఈనెల 13న సాయంత్రం 6 గంటల సమయంలో మృతుడు కారే రమణ, అతని అన్నయ్య అప్పన్నను 60 సెంట్లు భూమి మేరుగువాళ్ళు అనుభవిస్తున్నా నీవు ఎందుకు అడగడం లేదని ఇరువురు ఒకరిని ఒకరు తిట్టుకొని మేరుగు లోవరాజు ఇంటి దగ్గరకు రాగా, అక్కడ మేరుగు లోవరాజుని కారే రమణ చూసి తమ భూమిని మీరు ఆక్రమంగా అనుభవిస్తున్నారని, కోర్టుకు వెళ్లి ఎలాగైనా తీసుకుంటానని తిట్టగా ఇరువురికి మాట మాట పెరిగి తోసుకున్నారు. తరుచు భూమి కోసం ప్రస్తావించి ఎలాగైనా తీసుకోవాలని ప్రయత్నిస్తున్న కారే రమణను చంపితే అడ్డు తొలగిపోతుందని మెరుగు లోవరాజు క్రికెట్ బ్యాట్‌ను తీసుకొని రమణ తలపై బలంగా కొట్టడంతో స్పృహ కోల్పోయాడు. గాయపడిన రమణను చికిత్స అందించిన తర్వాత కేజిహెచ్‌కు తీసుకు వెళ్లగా చికిత్స పొందుతూ రమణ మృతి చెందాడు. మృతుని భార్య కారే కాసులమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు లోవరాజును అరెస్టు చేశామని సిఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శిరీష పాల్గొన్నారు .

మాట్లాడుతున్న సిఐ నారాయణరావు